# అంతర్జాలం - సాహిత్య దర్శనం

## అంతర్జాల తెలుగు సాహిత్యంపై తొలి జాతీయ సదస్సు పరిశోధక పత్రాలు




సంపాదకురాలు
**డా॥ పుట్ల హేమలత**

# అంతర్జాలం - సాహిత్య దర్శనం

## అంతర్జాల తెలుగు సాహిత్యంపై తొలి జాతీయ సదస్సు పరిశోధక పత్రాలు

**లేఖిన ②**

సంపాదకురాలు

**డా॥ పుట్ల హేమలత**

ప్రచురణ

విహంగ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా, రాజమండ్రి

శ్రీ షిర్డీసాయి ప్రచురణలు - కరీంనగర్.

మే - 2017

# ANTARJALAM - SAHITYA DARSANAM

## LEKHANA - 2

**EDITOR: DR. PUTLA HEMALATHA**

Year of Publication June,2017

Pages : 280

Price : ₹ 200/-

© Editor

**Publishers**

Vihanga Print & Electronic Media, Rajahmundry.
Sri Shiridi Sai Publications, Karimnagar.

**ISBN :** 978-81-925798-1-8

For Copies :

**Hemalatha Putla,** M.A., Ph.D
86-15-4,G1, Sri Leo towers, Tilak Road,
Rajahmundry- 533103,
Andhra Pradesh (INDIA), Ph: 8143433030
email-vihangamagazines@gmail.com

Printing works :

**Sri Lakshmi Ganapathi Images, Rjy**

Ph : 0883- 2441400

గమనిక : ఈ వ్యాస రచయితలు వెలుబుచ్చిన అభిప్రాయాలకు ఆయా రచయితలే బాధ్యులు.

- సంపాదకురాలు.

# విషయసూచిక


అంతర్జాల అద్భుతాలు - ఆచార్య ఎస్వీ. సత్యనారాయణ - ఉపాధ్యక్షులు

అంతర్జాల మహిమ - ఆచార్య ఎండ్లూరి సుధాకర్ - పీఠాధిపతి

అనితర సాధ్యమైంది అంతర్జాలం - ఆచార్య గజ్జా యోహాన్‌బాబు

అవగాహన పత్రం - డా॥ పుట్ల హేమలత

- అధ్యక్షోపన్యాసాలు -

తెలుగుభాష-సాంకేతిక పరిజ్ఞానం-అవశ్యకత డా॥ దార్ల వెంకటేశ్వరరావు

అంతర్జాలంలో సాహిత్య పత్రికలు - డా॥ షమీఉల్లా

అంతర్జాలం ఒక సునామి - డా॥ ఇక్బాల్ చంద్

వెల్లువెత్తిన సృజనాత్మకత - శ్రీ పి.విక్టర్ విజయకుమార్

సంపాదకీయం - డా॥ పుట్ల హేమలత

| వ్యాసం | వ్యాసరచయిత | పేజి.నెం |
|---|---|---|
| 1. పుస్తకం.నెట్ అంతర్జాలంలో పుస్తక ప్రియుల ప్రపంచం | - గొల్లపెల్లి గణేష్ | 1 |
| 2. అంతర్జాలంలో తెలుగుసాహిత్యం- అంధుల సాంకేతిక సమస్యలు | - ఆర్.బాలిరెడ్డి | 5 |
| 3. అంతర్జాలంలో ప్రాచీనతెలుగు సాహిత్యం | - ఎమ్. మంజుశ్రీ | 10 |
| 4. అంతర్జాలంలో రాయలసీమ సాహిత్యవిమర్శ-విశ్లేషణ | - అల్లూరు మస్తాన్ | 14 |
| 5. బ్లాగుల్లో తెలుగువెలుగులు | - పి.వి. శివమూర్తి | 18 |
| 6. డా॥ఎండ్లూరి సుధాకర్ 'ఆటాజనికాంచె' పరిశీలన | - వై.వి.సిహెచ్.లీలా పద్మజ | 22 |
| 7. మనోరంజిత అక్షరాల కవిత్వం పుట్లహేమలత 'వేకువరాగం' | - టి.రాజారాం | 27 |
| 8. అచ్చుపత్రికలు-అంతర్జాల సౌలభ్యాలు | - ఎండ్లూరి మానస | 36 |
| 9. అంతర్జాలసాహిత్య పత్రికలు- సంపాదకీయాలు | - అరసి | 40 |
| 10. అంతర్జాల తొలితెలుగు మహిళాపత్రిక 'విహంగ' | - పెరుమాళ్ళ రవికుమార్ | 47 |
| 11. తెలుగుసాహిత్య వెబ్‌సైట్లు | - రాజనంపల్లి వేణుమాధవ్ | 51 |
| 12. తెలుగుసాహిత్యాభివృద్ధికి దోహదించిన అంతర్జాలం | - బి.వి.లీలారాణి | 54 |
| 13. అంతర్జాలంలో తెలుగుభాష- తీరుతెన్నులు | - ఎన్.సూర్యకాంతి | 59 |
| 14. అంతర్జాల పత్రికల్లో తెలుగు సాహిత్యం | - ఎలగొండ రాములు | 65 |
| 15. అంతర్జాలం తెలుగుసాహిత్య తీరుతెన్నులు | - తిరుపతి జంపుల | 69 |
| 16. అంతర్జాలంలో అనువాద సాహిత్యం | - ఎ.వి.వి.కె.చైతన్య | 75 |
| 17. అంతర్జాలం-బాలసాహిత్యం | - పసుపులేటి నాగమల్లిక | 79 |
| 18. ఈనాడు అంతర్జాలపత్రిక - తెలుగుసాహితీకృషి | - చాగంటి నాగరాజేశ్వరి | 83 |
| 19. నూజిళ్ళ శ్రీనివాస్ కథలో బాల్యం | - ఎమ్.సుధామయి | 87 |
| 20. అంతర్జాల 'మధురవాణి' | - కె.వి.ఎన్.డి.వరప్రసాద్ | 90 |

# అంతర్జాలంలో ప్రాచీన తెలుగు సాహిత్యం



- డా॥ఎం.మంజుశ్రీ

అధ్యక్షులు, తెలుగు శాఖ,

తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల,

సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం.

అంతర్జాలంలో ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని గమనిస్తే కొంతవరకు దొరుకుతోంది. కానీ, మరింత సాహిత్యం అంతర్జాలంలో అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కొన్ని వెబ్ సైట్లు ప్రత్యేకించి ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అందించే కృషి చేస్తున్నాయి. కావ్యాలు, ప్రబంధాలు, శతకాలు మొదలైన ఛందోబద్ధ తెలుగు సాహిత్యాన్ని యూనికోడ్ ఫాంటులో పూర్తి టెక్స్ట్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే మరికొన్ని వెబ్ సైట్స్ ప్రాచీన తెలుగు కావ్యాలపై వ్యాసాలను, కావ్యాల సారాంశాలను అందించే కృషి చేస్తున్నాయి. ఈ పత్రంలో వీటిని పరిచయం చేసే ప్రయత్నం చేస్తాను.

అంతర్జాలం అనగానే ముందుగా వెతికేది వికీపీడియా. తెలుగు సాహిత్యాన్ని అందించడంలో వికీపిడియన్సు చాలా కృషి చేస్తున్నారు. 'మహాభారతం' అని గూగుల్‌లో సెర్చ్ చేస్తే వికీపీడియాలో దీనికి సంబంధించిన వివరాలు కనిపిస్తున్నాయి. మహాభారతంలోని పద్దెనిమిది పర్వాలను, వాటిలో ఉండే ముఖ్యాంశాల్ని వికీపీడియాలో వివరించారు. అంతేకాకుండా, ఒక్కో పర్వానికి సంబంధించిన సంక్షిప్త పరిచయానికి హైపర్ లింక్ ఇచ్చారు. వాటిని క్లిక్ చేస్తే సంబంధిత పర్వానికి సంబంధించిన వీడియోలకు కూడా లింక్ చేశారు. మహాభారతానికి సంబంధించిన వంశవృక్షాన్ని పట్టిక రూపంలో ఇవ్వడం చాలా బాగుంది.

"కురు మహా సామ్రాజ్యాన్ని స్థాపించిన పూర్వీకుడు కురుకు కొన్ని తరాల తరువాతి రాజు, శంతనుడు. సత్యవతిని పెళ్ళాడే ముందు అతడు గంగను పెళ్లాడాడు." ఈ విషయాలను పాదసూచికల్లో పేర్కొని, కురువంశ ప్రారంభాన్ని వివరించే పటాన్ని కూడా వేశారు. శంతనుడు గంగాదేవిని, సత్యవతిని వివాహం

చేసుకోవడంతో ఆ వంశం ఎలా విస్తరించబడిందో వివరించారు. గంగాదేవి - శంతనులకు పుట్టిన సంతానాన్ని గంగానదిలో పడేయడం, చివరికి ఒక కొడుకుని బతికించుకుంటాడు. అతడే తర్వాత కాలంలో భీష్ముడుగా ప్రసిద్ధి చెందాడు. తమ ఒప్పందాన్ని మన్నించనందుకు గంగాదేవి అంతర్ధానమవుతుంది. తర్వాత శంతనుడు సత్యవతిని వివాహమాడతాడు. వీరిద్దరికీ చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు అనే కుమారులిద్దరు పుడతారు. తర్వాత కథనంతా వివరించకుండా మొత్తం పట్టికను ప్రదర్శించారు. ఈ పట్టికకు ఇచ్చిన హైపర్ లింక్ లను ఓపెన్ చేస్తే ఇంచుమించు తెలుగు ప్రాచీన సాహిత్యాన్నంతా గుర్తించే అవకాశం ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించిన శ్రీమదాంధ్రమహాభారతాన్ని మొత్తం పిడిఎఫ్ లో ఉచితంగా దిగుమతి చేసుకునే లింకులను కూడా అందించారు. వీటితోపాటు ఆంగ్లంలో ఉన్న మహాభారతాలను కూడా సందర్భానుసారంగా రిఫరెన్సులను ఇస్తూ అవి లభించే వెబ్ సైట్లను సూచించారు. కనుక, మహాభారతాన్ని వికీపిడియాలో అందించిన విధానం చాలా బాగుందని పిస్తుంది. మహాభారతంలోని వివిధ చారిత్రకాంశాల వివరాలను తెలుగు, ఆంగ్ల భాషల్లో ఉన్న హైపర్ లింక్ లతో అందించారు. దీని వల్ల కేవలం తెలుగు ప్రాచీన సాహిత్యాన్నే కాకుండా తెలుగు సాహిత్యానికి ఇతర భాషలతో ఉన్న అనుబంధాన్ని కూడా తెలుసుకోగలుగుతారు.

ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అందించడానికి చాలా బ్లాగులు ద్వారా కూడా విశేషమైన క ృషి చేస్తున్నారు. తెలుగు సాహిత్యం బ్లాగు ( http://www.telugusahityam.com/ లో కొన్ని విలువైన పుస్తకాలను పరిచయం చేస్తూ వాటిని దిగుమతి చేసుకోవడానికి వీలుగా కొన్ని లింకులను ఇచ్చారు. ఈ బ్లాగులో ఆముక్తమాల్యదను అందుబాటులో ఉంచారు._సారస్వత బ్లాగు (http://saaraswata.blogspot.in/2013/10/blog-post.html) లో మయూరుని సూర్యశతకం గురించి యూనికోడ్ లో అందించారు.

ఆంధ్రభారతి డాట్ కామ్(http://www.andhrabharati.com) లో ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అందించడానికి విశేషమైన కృషి చేస్తున్నారు. మనుచరిత్రము, విజయవిలాసము, పారిజాతాపహరణములను పూర్తిగా యూని

కోడ్ లో అందించారు. మిగతా ప్రబంధాలను కూడా అందించే ప్రయత్నంలో ఉన్నారు. వీటితో పాటు ఆధునికంగా వచ్చిన పద్యకావ్యాల్లో తృణకంకణము (రాయప్రోలు సుబ్బారావు), కృషీవలుడు (దువ్వూరి రామిరెడ్డి), ఋతుఘోష (గుంటూరు శేషేంద్ర శర్మ) శివతాండవము (పుట్టపర్తి నారాయణాచార్యులు), పెన్నేటి పాట(విద్వాన్ విశ్వం) ముసలమ్మ మరణము(కట్టమంచి రామలింగారెడ్డి) పానశాల(దువ్వూరి రామిరెడ్డి) తెలుగు ఋతువులు (విశ్వనాథ సత్యనారాయణ) తెలుగునాడు (దాసు శ్రీరాములు), మధుకలశము(రాయప్రోలు సుబ్బారావు), గంగాలహరి(రామచంద్ర కౌండిన్య) మొదలైన వాటిని కూడా యూనికోడ్ లో పూర్తి టెక్స్ట్ లను అందుబాటులో పెట్టారు. ఆతుకూరి మొల్ల రామాయణాన్ని, తాళ్లపాక అన్నమాచార్య శృంగార మంజరి (ద్విపద) కావ్యాలను పెట్టారు.

తెలుగు శతకాలను చాలా వాటిని అంతర్జాలంలో పెట్టారు. వీటిలో దాశరథి శతకము(కంచెర్ల గోపన్న), కృష్ణ శతకము (నృసింహ కవి), శ్రీ కాళ హస్తీశ్వర శతకము,(ధూర్జటి), సుమతి శతకము (బద్దెన), వృషాధిప శతకము (పాల్కురికి సోమనాథుడు), నరసింహ శతకము(శేషప్ప కవి), ఆంధ్రనాయక శతకము కాసుల పురుషోత్తమకవి), మారుతి శతకము(గోపీనాథము వేంకటకవి), భాస్కర శతకము (మారవి వెంకయ్య), నారాయణ శతకము (బమ్మెర పోతన), దేవకీనందన శతకము(వెన్నెలకంటి జన్నయ్య ), చెన్నమల్లు సీసములు (పాల్కురికి సోమనాథుడు), కుప్పుసామి శతకము(త్రిపురనేని రామస్వామి), ధూర్తమానవా శతకము (త్రిపురనేని రామస్వామి), సంపంగిమన్న శతకము (పరమానంద యతీంద్ర), కుమార శతకము (ఫక్కి వేంకట నరసింహ కవి). వేంకటేశ శతకము (తాళ్ళపాక పెదతిరుమలార్య), శ్రీ (అలమేలుమంగా) వేంకటేశ్వర శతకము (తాళ్లపాక అన్నమాచార్య), వేమన పద్యములు (వేమన) మొదలైన అనేక శతకాలను ఈ వెబ్ సైట్లో అందుబాటులో ఉంచారు. వీటితో పాటు చిన్నయ సూరి రాసిన 'నీతిచంద్రిక'లోని మిత్రలాభం, మిత్రభేదాలను అందుబాటులో ఉంచారు. కన్యాశుల్కం, వరవిక్రయం, సత్యహరిశ్చంద్ర మొదలైన నాటకాలను కూడా ఈ వెబ్ సైటులో పెట్టారు. ప్రముఖ సాహితీవేత్తల పరిచయాలను కూడా అందుబాటులో ఉంచారు.

"కంప్యూటర్ల వల్లా, ఇంటర్నెట్ సౌకర్యం వల్లా నేడు ఎవరైనా, ఎక్కడైనా, ఎప్పుడైనా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవటానికి వీలైన పరిస్థితులు వచ్చాయి. ఈ సౌకర్యాలను వాడుకొని, తెలుగులోని ఉత్తమ సాహిత్యాన్ని సాహిత్యాభిమానులకు అందుబాటులో వుంచాలనే మహదుద్దేశంతో మా యీ ప్రయత్నానికి శ్రీకారం చుట్టాము." అని ఈ వెబ్ సైట్ నిర్వాహకులు వాడపల్లి శేషతల్పశాయి, కాలెపు నాగభూషణరావు పేర్కొన్నారు. ఈ వెబ్ సైట్ తెలుగు సాహిత్యానికి, మరీ ముఖ్యంగా ప్రాచీన తెలుగు సాహిత్యానికి చేస్తున్న కృషి ప్రశంసనీయమైంది.

తెలుగు అంతర్జాల పత్రికల్లో ప్రాచీన తెలుగు సాహిత్యానికి అత్యధిక ప్రాధాన్యాన్నిచ్చే వాటిలో ఈమాట ( http://eemaata.com/em/) ఒకటి. దీనిలో తెలుగు ప్రబంధాలు, కావ్యాల్లో ప్రముఖమైన కళాపూర్ణోదయం, మనుచరిత్ర, వసుచరిత్ర, విజయవిలాసం మొదలైన వాటి కథాసారాంశాలను అందించారు. వీటితో పాటు పద్యకవిత్వాన్ని విశ్లేషించే అనేక వ్యాసాలు దీనిలో ప్రచురించారు.

మాలిక, విహంగ, భూమిక మొదలైన అంతర్జాల పత్రికల్లో కూడా ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అందిస్తున్నారు. వీటన్నింటితో పాటు ఆర్కైవ్స్ డాట్ అర్గ్ లో వందలాది పుస్తకాలను పిడిఎఫ్ లో అందుబాటులో ఉంచారు. డిజిటల్ లైబ్రరీలోను, ఏపి ప్రెస్ అకాడమీ వెబ్ సైట్ లో కూడా ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన వేలాది పుస్తకాలు, పత్రికలను అందుబాటులో ఉంచారు. ఇవన్నీ తెలుగు సాహిత్యాన్ని అంతర్జాలంలో చదువుకోవాలనుకునేవారికీ, ఉచితంగా దిగుమతి చేసుకొని చదువుకోవాలనుకునేవారికి ఎంతగానో సహకరిస్తాయి. వీటితో పాటు దిన, వార, మాస పత్రికల్లోని వ్యాసాలను, కవితలను, కథలను కొంతమంది తమ బ్లాగుల్లో ఆయా సంస్థల సౌజన్యాలతో పున: ప్రచురించి అందరికీ అందుబాటులో ఉంచుతున్నారు. ఈనాడు పత్రిక అంతర్జాలంలో సాహిత్యానికి అత్యంత ప్రాధాన్యాన్నిస్తుంది. పురాణాలు, కావ్యాలు, కవులను ఎంతోమందిని పరిచయం చేస్తుంది. ఇవన్నీ పరిశీలించినప్పుడు అంతర్జాలంలో ప్రాచీన తెలుగు సాహిత్యం చదువుకోవాలనుకునేవారికి లోటులేదనే చెప్పుకోవచ్చు.

--0--